ప్రజావాణిని సద్వినియోగం చేసుకోండి

జూబ్లీహిల్స్, జూన్ 16: ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా కోరారు. సోమవారం యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ దఫా కూడా ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని అధికారులు తెలిపారు.

ఓంనగర్ కాలనీ అధ్యక్షుడిగా శ్యామ్ గౌడ్

ఓంనగర్ కాలనీ అధ్యక్షుడిగా ఎన్నికైన శ్యామ్‌గౌడ్‌ను అభినందిస్తున్న మాజీ ఎంపీటీసీ సురేశ్ గౌడ్

బండ్లగూడ, జూన్ 16:ఓంనగర్ కాలనీలో సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని కాలనీ నూతన అధ్యక్షుడు శ్యామ్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓంనగర్ కాలనీ లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో కాలనీ అధ్యక్షుడిగా టి.శ్యామ్ గౌడ్, జనరల్ సెక్రెటరీగా నరసింహ, ట్రెజరర్‌గా బాలాజీ నాయక్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సురేశ్ గౌడ్ నూతన కమిటీని అభినందించి సన్మానించారు.కార్యక్రమంలో కాలనీవాసులు సుధాకర్, లక్ష్మణ్, ఆశీర్వాదం, విశ్వనాథ్, యాదయ్య, జంగయ్య, కిరణ్, శివశంకర్, పాండు, రామకృష్ణ, శైలేందర్ సింగ్, వీరయ్య, సమరసింహారెడ్డి, ఓదేలు, వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

తల్లిదండ్రుల చెంతకు చేరిన తప్పిపోయిన బాలుడు

ఆడుకుంటూ ఇంటికి దూరంగా వచ్చేసిన ఓ బాలుడిని పోలీసులు సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఖైరతాబాద్ పోలీసులు తెలిపిన ప్రకారం.. బంజారాహిల్స్ శ్రీరాంనగర్ కాలనీకి చెందిన చందన్, సోని దంపతుల కుమారుడు ఆశీష్ కుమార్(8) సోమవారం ఆడుకుంటూ సుమారు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఖైరతాబాద్ వెంకటరమణకాలనీ వరకు వెళ్లిపోయాడు. అక్కడే దారి తెలియక ఏడుస్తుంటే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై శ్రీరాములు బాలుడి అడ్రస్ కనుక్కొని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించారు. – ఖైరతాబాద్

హైదరాబాద్‌కు ప్రపంచస్థాయి గుర్తింపు తెచ్చిన కేటీఆర్

కేటీఆర్‌కు మద్దతుగా తెలంగాణ భవన్‌కు చేరుకొని మాజీ మంత్రి సబితారెడ్డిని కలిసి మద్దతు తెలుపుతున్న శంషాబాద్ నాయకులు

తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌కు సంఘీభావంగా నినాదాలు చేస్తున్న నియోజకవర్గం ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి తదితరులు

- ఏసీబీ విచారణ పేరుతో ఇబ్బంది పెట్టేందుకు యత్నించడం సిగ్గుచేటు
- ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి

బంజారాహిల్స్, జూన్ 16: ఫార్ములా ఈ-రేసింగ్ ద్వారా హైదరాబాద్ నగరానికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏసీబీ విచారణ పేరుతో ఇబ్బందులు పెట్టేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటని ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరైన సందర్భంగా ఖైరతాబాద్ నియోజకవర్గంలోని పలు డివిజన్లకు చెందిన కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు చేరుకుని సంఘీభావం పలికారు. ఈ సందర్భంగా మన్నె గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఐటీ, పరిశ్రమల మంత్రిగా పనిచేసిన కేటీఆర్ పనితీరుతో తెలంగాణకు లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయన్నారు. అనేక ప్రతిష్టాత్మక కంపెనీలను రాష్ట్రానికి తెచ్చిన కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసేందుకే ఫార్ములా ఈ రేసింగ్ కేసును రేవంత్‌రెడ్డి సర్కార్ మోపిందన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల్లో కేటీఆర్‌పై ఉన్న ఆదరణను తగ్గించలేరని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

కేటీఆర్‌కు మద్దతుగా తరలిన నాయకులు

శంషాబాద్ రూరల్: మాజీ మంత్రి కేటీఆర్‌ను ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్న నేపథ్యంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు తరలిరావాలని పిలుపునివ్వడంతో శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మోహన్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున శంషాబాద్ నుంచి తరలివెళ్లారు. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి సబితారెడ్డి, మహమ్మద్ అలీలను కలిసి కేటీఆర్‌కు సంఘీభావం తెలిపారు. తరలివెళ్లిన వారిలో మంచర్ల శ్రీనివాస్, హన్మంత్, బిక్యా నాయక్,రామునాయక్, కుమ్మరిరాజు, గుంటి చరణ్,శేఖర్, జంగారెడ్డి, కిశోర్ పలువురు ఉన్నారు.

ఎమ్మెల్యే కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరైన నేపథ్యంలో ఆయనకు సంఘీభావంగా వచ్చిన బీఆర్ఎస్ నేత, సోమాజిగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ మహేశ్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు ఎస్‌కే.అహ్మద్, జకీర్, బాబు, రేణుక తదితరులు –ఖైరతాబాద్

మహాగణపతి తయారీని పరిశీలించిన అదనపు డీసీపీ

ఖైరతాబాద్ మహాగణపతి విగ్రహం తయారీ ప్రారంభమైన తరుణంలో సెంట్రల్‌జోన్ అదనపు డీసీపీ ఆనంద్ సందర్శించారు. విగ్రహం ఏర్పాటు విషయాన్ని ఉత్సవ కమిటీని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సింగరి రాజ్‌కుమార్, మహేశ్ యాదవ్ ఉన్నారు. – ఖైరతాబాద్

హర గోల్డ్ కొత్త డిజైన్లు

జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మగుడి సమీపంలోని హరా గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రీమియం జువెలరీ షోరూంలో లేటెస్ట్ ఆభరణాల కలెక్షన్లను టాలీవుడ్ నటి గౌరీప్రియ సోమవారం ఆవిష్కరించి సందడి చేసింది. మగువలను ఆకట్టుకునే డిజైన్లను ఈ షోరూమ్‌లో అందిస్తున్నారని నిర్వాహకురాలు షానిలారెడ్డి తెలిపారు. – బంజారాహిల్స్,జూన్ 16

కేశవరావు జాదవ్ ఆశయాలు ఆదర్శనీయం

ప్రొ.కేశవరావు జాదవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రొ.హరగోపాల్, జీవన్‌కుమార్,చంద్రశేఖర్, సుభద్ర

ఖైరతాబాద్, జూన్ 16: తెలంగాణ ఉద్యమకారుడు దివంగత ప్రొఫెసర్ కేశవరావు జాదవ్ ఆశయాలు ఆదర్శనీయమని వక్తలు అన్నారు. కేశవ రావు జాదవ్ వర్ధంతి సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి ప్రొఫెసర్ హరగోపాల్, మానవ హక్కుల సంఘం సభ్యుడు జీవన్‌కుమార్, న్యాయవాది చంద్రశేఖర్, తెలంగాణ ఉద్యమకారులు రఫీ, బత్తుల సిద్దేశ్వర్, సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు సుభద్రతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వల్లూరు క్రాంతికి అభినందనలు

తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఎండీగా వల్లూరి క్రాంతి ఐఏఎస్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సోమవారం హిమాయత్‌నగర్ లోని తెలంగాణ టూరిజం రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో తెలంగాణ టూరిజం కార్పొరేషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేను అందించి శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు జ్యోతి, మధుర, రాధిక, నేత్ర, రాజ్యలక్ష్మి, రాజ్ కుమార్, శ్రీధర్, రవి, యాదవ్ తదితరులు పాల్గొన్నారు. – హిమాయత్ నగర్, జూన్ 16

వర్షాకాలంలో ముందస్తు చర్యలు తీసుకోవాలి

మైలార్‌దేవ్‌పల్లిలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 16: వర్షాకాలంలో ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు సూచించారు. సోమవారం డివిజన్ పరిధిలో జీహెచ్ఎంసీ సిబ్బంది మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించారు. ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. వ్యర్థ పదార్థాలు, మట్టి కుప్పలు ఉండకుండా, ప్రతి రోడ్డు పరిశుభ్రంగా ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా మురుగునీరు రోడ్లపై పారకుండా చర్యలు చేపట్టాలన్నారు. అన్ని కాలనీలు క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండేలా చూసుకోవాలని సూచించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌ను ఆదర్శవంతమైన డివిజన్‌గా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో ఏఎంహెచ్‌వో రజనీకాంత్, నర్సింహరెడ్డి, శేఖర్, డివిజన్ అధ్యక్షులు పాండుయాదవ్, అడికే జనార్దన్, జోగి రవి, రావుల భాస్కర్, బి.నర్సింహ, సంతుగౌడ్, మహేందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎన్ను శంకర్‌రెడ్డి, కిరణ్, శంకర్, మజార్, సీహెచ్.ప్రభుదాస్, రమేశ్, రాజు, స్వామి, వెంకట్‌రెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

ప్రేమావతిపేటలో కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్న ప్రజలు

బండ్లగూడ, జూన్ 16: అహ్మదాబాద్‌లో విమానం కూలిపోయిన దుర్ఘటనలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని ప్రేమావతిపేట్ గ్రామంలో స్థానికులు నందీశ్వర ఆలయం నుంచి మహంకాళి అమ్మవారి ఆలయం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఒక్క నిమిషం మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీలకతీతంగా ప్రేమావతిపేట్ విలేజ్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగిందని వారు తెలిపారు. విలేజ్ డవలప్మెంట్ కమిటీ సభ్యులతోపాటు అన్ని పార్టీల నాయకులు, వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థ నాయకులు పాల్గొన్నారు. స్థానికులు రాజు కుమార్, సురేశ్ ముదిరాజ్, విశ్వనాథ్‌సాగర్, ఎడ్లకాడి సూర్యం, మురళి మోహన్, శ్రీధర్, సురేందర్ రెడ్డి, జి.సుధీర్, డి.ప్రేమ్‌సాగర్, కె.జనార్దన్, బి.ఆర్.సుమన్, కృష్ణ, ఎమ్.ప్రవీణ్, నర్సింహ, సురేశ్ చారి, కె.మహేశ్, బాబురావు, ఎడ్లకాడి రవి, ఎడ్లకాడి చంద్రశేకర్, జి.నాని, నవీన్‌కుమార్, సాయిరాం, ప్రసాద్, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

వర్షాకాలం అప్రమత్తంగా ఉండాలి: జడ్సీ

వర్షాకాలం ఎదురయ్యే సమస్యలను అధిగమించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు సిద్ధమవుతున్నారు. వర్షాకాల అప్రమత్తతపై యూసుఫ్‌గూడ సర్కిల్ అధికారులు సోమవారం శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి హాజరయ్యారు. వరద నీరు సాఫీగా వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కార్యాచరణ సిద్ధం చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే అధికారులను ఆదేశించారు. వాటర్‌లాగింగ్ పాయింట్‌ల వద్ద.. లోతట్టు ప్రాంతాలలో సమన్వయంతో పనులు చేపట్టాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. – జూబ్లీహిల్స్, జూన్ 16

ఇండ్ల నిర్మాణం వెంటనే ప్రారంభించాలి

జూబ్లీహిల్స్ డివిజన్ గురుబ్రహ్మనగర్ బస్తీలో పేదల కోసం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాని బస్తీ నేతలు షేక్‌పేట మండల తహసీల్దార్ అనితారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సోమవారం బంజారాహిల్స్ రోడ్ నం.3లోని మండల కార్యాలయంలో తహసీల్దార్‌ను కలిసిన బస్తీ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, రాంచందర్ తదితరులు మాట్లాడుతూ.. సుమారు 30 ఏండ్లుగా తామంతా అత్యంత దుర్భరమైన పరిస్థితుల్లో నివాసం ఉంటున్నామని, గతంలోనే జేఎన్ఆర్ఎం కింద ఇండ్ల నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయిందని, బస్తీలో మొత్తం 272 మందికి పట్టాలు ఉండగా.. కేవలం 192 మందికి మాత్రమే పొజిషన్ సర్టిఫికెట్లు వచ్చాయని పేర్కొన్నారు. ముందుగా వారికి ఇండ్లు కట్టించాలని కోరారు. ఇటీవల సర్వే నిర్వహించిన రెవెన్యూ అధికారులు వివరాలు వెల్లడించడం లేదని, అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేశారు. – బంజారాహిల్స్, జూన్ 16

గొల్లపల్లిలో రోడ్డు విస్తరణ తగ్గించాలి

శంషాబాద్ రూరల్, జూన్ 16: గొల్లపల్లిలో రోడ్డు విస్తరణ తగ్గించాలని కోరుతూ సోమవారం సీనియర్ నాయకుడు చంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ జిట్టె సిద్ధులు ఆధ్వర్యంలో గ్రామస్తులు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శంషాబాద్ పట్టణంలోని హైదరాబాద్– బెంగళూరు జాతీయ రహదారి కిషన్‌గూడ నుంచి గొల్లపల్లి మీదుగా పెద్దగోల్కొండ ఔటర్‌రింగ్‌రోడ్డు వరకు 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు. అందులో గొల్లపల్లి గ్రామం వరకు 100 ఫీట్లు కాకుండా 40 ఫీట్ల వెడల్పు వరకు మాత్రమే పెంచాలని కోరారు. చిన్న గొల్లపల్లి, పెద్దగొల్లపల్లి గ్రామాలకు చెందిన రైతుల భూములు, ఇండ్లు ఇప్పటికే ఎయిర్‌పోర్టులో పూర్తిగా కోల్పోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. రోడ్డు వెడల్పుతో స్థానికులకు మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ప్రస్తుతం 20ఫీట్లు వెడల్పు మాత్రమే ఉన్న రోడ్డు 40 ఫీట్లు పెంచి ఇండ్లు కోల్పోతున్న వారికి తగిన న్యాయం చేయాలని కోరారు. ఎమ్మెల్యే గొల్లపల్లి గ్రామం ప్రారంభం నుంచి చివరి వరకు కేవలం 40 ఫీట్ల రోడ్డు మాత్రమే చేసే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడి ఇండ్లు కోల్పోతున్న వారికి 500 గజాల స్థలం ఇప్పించే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎం.గణేశ్, చంద్రాచారి, వెంకటేశ్‌గౌడ్,వై.యాదయ్య, వై.బాలయ్య, బాల్‌రెడ్డి,ప్రవీణ్‌కుమార్, మహేశ్, కె.రాజు, ఎం.గౌతమ్‌లతోపాటు పలువురు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బాధిత కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. పాలమాకుల గ్రామానికి చెందిన జరుపుల నిర్మల(41వేలు), పెద్దషాపూర్‌కు చెందిన రాములు(60వేలు), అలీకోల్‌తండాకు చెందిన మంజుల (22వేలు), రామంజాపూర్‌కు చెందిన లలిత(60వేలు), సుల్తాన్‌పల్లికి చెందిన హబీబ్‌పాషా (14,500), దండు మంగ(24వేలు), శంకరాపూర్ గ్రామానికి చెందిన భీమని(17వేలు)లకు పంపిణీ చేశారు. చంద్రారెడ్డి, నీరటి రాజు, సహకార సంఘం చైర్మన్ దవణాకర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు దండు ఇస్తారి, జిట్టె సిద్ధులు, రాంగోపాల్,శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

మూడేళ్ల చిన్నారులను అంగన్‌వాడీలకు పంపించాలి

చిన్నారులకు అక్షరభ్యాసం చేయిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ భిక్షపమ్మ

బ్రహ్మశంకర్‌నగర్ అంగన్‌వాడీలో ఎగ్ బిర్యానీని ప్రారంభించిన కార్పొరేటర్ సీఎన్‌రెడ్డి

శంషాబాద్ రూరల్, జూన్ 16:మూడేళ్ల చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఐసీడీఎస్ సైపర్‌వైజర్ భిక్షపమ్మ సూచించారు. సోమవారం శంషాబాద్ మున్సిపాలిటీలోని సాతంరాయిలోని అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరభాస్యసం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న శంషాబాద్ సెక్టార్ సూపర్‌వైజర్ భిక్షపమ్మ మాట్లాడుతూ.. మూడేళ్ల చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు.దీంతోపాటు ప్రజలందరూ వారి పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలలోకి పంపించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలన్నారు. ప్రాథమిక పాఠశాల హెచ్ఎం వెంకటయ్య, అంగన్‌వాడీ టీచర్లు వనిత, యాద మ్మ, మహిళా సమాఖ్య నాయకురాలు సరస్వతితో పలువురు పాల్గొన్నారు. దీంతోపాటు మండలంలోని పిల్లోనిగూడలోని అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరభ్యాసం నిర్వహించినట్లు పాలమాకుల సెక్టార్ సూపర్‌వైజర్ జ్ఞానేశ్వరి, టీచర్లు అనిత, పద్మజ్యోతిలతోపాటు పలువురు మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

జూబ్లీహిల్స్‌లో...

జూబ్లీహిల్స్: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మరింత పౌష్టికాహారాన్ని అందించేందుకు వారంలో రెండుసార్లు ఎగ్ బిర్యానీ ఇవ్వనున్నట్లు కార్పొరేటర్ సీఎన్ రెడ్డి తెలిపారు. సోమవారం రహ్మత్‌నగర్ డివిజన్ బ్రహ్మశంకర్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసానికి శ్రీకారం చుట్టడంతోపాటు ఈ ఏడాది నుంచి మెనూలో కొత్తగా ఇస్తున్న ఎగ్ బిర్యానీని ప్రారంభించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ సంఘం అధ్యక్షుడిగా శివరాం రెడ్డి

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం సీనియర్ సిటిజన్స్ సంక్షేమ సంఘం ఎన్నికలు నిర్వహించారు. ధాత్రి కాలనీలో జరిగిన ఈ సమావేశానికి పలువురు సీనియర్ సిటిజన్లు హాజరై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ సిటిజన్ సంఘం అధ్యక్షులుగా మారుబోయిన శివరామిరెడ్డి, సహాధ్యక్షుడుగా కొండ ఆనందరెడ్డి, ఉపాధ్యక్షులుగా నేమనంది రామలింగం, డా.ఉమ్మెంతల మహేశ్వర్, ప్రధాన కార్యదర్శిగా కొంపెల్ల కామేశ్వరరావు, సహ కార్యదర్శిగా లింగంపల్లి మల్లయ్య, కోశాధికారిగా మాతలి బెంజమిన్, సాంస్కృతిక కార్యదర్శులు గాసి నరసింహ నారాయణాచార్యులు, కె ప్రతాపరావు, ప్రజా సంబంధాల కార్యదర్శిగా తేరాల శంకర్, కార్యవర్గ సభ్యులుగా గోవర్ధన్ సింగ్, కాపు కృష్ణమూర్తి, కుందూరు జగన్నాథస్వామి, కిరుసేరి విజయ కుమార్, కారింగుల చంద్రశేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. –బండ్లగూడ, జూన్ 16

ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్ కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఈ, ఎంటెక్ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్ కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విభాగాల ఎంఈ, ఎంటెక్ కోర్సుల మొదటి సెమిస్టర్ మెయిన్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని, ఫలితాలను తమ వెబ్సైట్లో అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. మార్కు మెమోలను సంబంధిత కళాశాల నుంచి రెండు వారాల తర్వాత పొందవచ్చని పేర్కొన్నారు. ఈ ఫలితాల రివాల్యుయేషన్కు ఒక్కో పేపర్ కు రూ.800 చొప్పున చెల్లించి ఈ నెల 18వ తేదీలోగా, రూ.200 అపరాధ రుసుముతో 19వ తేదీ వరకు టీఎస్ ఆన్లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్ కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 19వ తేదీ వరకు తమ కార్యాలయంలో చెల్లించాలని పేర్కొన్నారు.

– ఓయూ పరిధిలోని ఎంఈడీ పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. వాయిదా పడిన ఎంఈడి మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 3వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను www.osmania.ac.in లో చూసుకోవాలని సూచించారు.

ఫుట్‌పాత్‌పై జూనియర్ ఆర్టిస్ట్ మృతి

వెంగళరావునగర్, జూన్ 16: ఫుట్‌పాత్‌పై జూనియర్ ఆర్టిస్ట్ మృతి చెందిన ఘటన మధురానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కృష్ణానగర్‌లో చోటుచేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణానగర్‌లో ఉండే వివేక్(28)ఆదివారం సినిమా షూటింగ్‌కు వెళ్లొచ్చాక కృష్ణానగర్ చేరుకున్నాడు. సోమవారం ఉదయం రహదారి పక్కన ఫుట్‌పాత్‌పై మృతదేహాన్నిస్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడు వివేక్‌కు అప్పుడప్పుడు మూర్ఛ వచ్చి పడిపోతుండేవాడని, మద్యం అలవాటు కూడా ఉందని తోటి సిబ్బంది తెలిపారు. మద్యం మత్తులో అతను మూర్ఛ వ్యాధితో ఫుట్‌పాత్‌పై పడిపోయి మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటాలి

మైలార్‌దేవ్‌పల్లి, జూన్ 16: కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రగతి కాలనీ, బృందావన్ కాలనీలో ప్రధాని మోదీ పాలన 11 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా డివిజన్ అధ్యక్షులు గోదా పాండుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో అడికే జనార్దన్, జోగి రవి, రావుల భాస్కర్, బి.నర్సింహ, సంతుగౌడ్, మహేందర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, ఎన్ను శంకర్‌రెడ్డి, కిరణ్, శంకర్, మజార్, సి.హెచ్.ప్రభుదాస్ పాల్గొన్నారు.

డీజే, ఆర్కెస్ట్రా నిర్వాహకులను ఆదుకోండి

ఖైరతాబాద్, జూన్ 16: డీజే, ఆర్కెస్ట్రాపై ఆధారపడి జీవిస్తున్న నిర్వాహకులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ సౌండ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సయ్యద్ రహీం కోరారు. సోమవారం సాయంత్రం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కేవలం పండుగ వేళల్లోనే తమకు డీజే, ఆర్కెస్ట్రాపై తమకు కొంత డబ్బు సమకూరుతుందని, ఆషాఢం బోనాల సందర్భంగా డీజేలకు అనుమతిలేదని ప్రభుత్వం చేసిన ప్రకటన వల్ల అనేక కుటుంబాలు వీధిన పడే పరిస్థితి నెలకొందన్నారు. త్వరలోనే సీపీని కలిసి తమ గోడు వెల్లబోసుకుంటామని, ప్రభుత్వమే తమకు దారి చూపాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ నాయకులు అక్తర్ అహ్మద్, ఆరీఫ్, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

శంషాబాద్ రూరల్:శంషాబాద్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు శంషాబాద్ సబ్‌స్టేషన్ ఏఈ షేక్‌బాషా సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మధురనగర్ ఫీడర్ పరిధిలోని మధురనగర్, బస్‌స్టాండ్, ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్, నక్షత్ర విల్లాస్, సిద్ధాంతి, మల్లికాగార్డన్, సంపత్‌నగర్ తదితర కాలనీల్లో, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఆర్బీనగర్ ఫీడర్ పరిధిలోని ఆర్బీనగర్, అయ్యప్పకాలనీ, హుడాకాలనీ, మిషన్ కంఫౌండ్, ఔటర్ సర్వీస్ రోడ్డు ఏరియాలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆయా కాలనీల ప్రజలు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.